విశాలాంధ్ర విజయనగరం
పేజి నెం. 8
గురువారం 18, సెప్టెంబర్ 2025

గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలి:జనవిజ్ఞాన వేదిక

విశాలాంధ్ర-రాజాం : గురజాడ అప్పారావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జనవిజ్ఞాన వేదిక విజయనగరం జిల్లా గౌరవ అధ్యక్షులు జరజాన నీలయ్య విజ్ఞప్తి చేశారు. గతంలో రాజాంలో 150 సంవత్సరాల గురజాడ జయంత్ ఉత్సవాలు సంవత్సరం పాటు వెలుగు రామినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం 21వ తేదీ ఆదివారం న జనవిజ్ఞాన వేదిక తరవున గురజాడ జయంతి జరుప తలపెట్టాము. వేదిక శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో తెలగవీది రాజాం. ఈ కార్యక్రమంలో రాజాం డివిజన్ కార్యదర్శి గొర్లె రమేష్, జిల్లా గౌరవాధ్యక్షులు జరజాన నీలయ్య, డివిజనల్ గౌరవ అధ్యక్షులు శాసన సత్యనారాయణ, డివిజనల్ కన్వీనర్ బలివాడ నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ పెంకి చైతన్య కుమార్, జెవివి రాష్ట్ర వ్యవసాయ కమిటీ సభ్యులు పెంకి గౌరీశ్వర తదితరులు పాల్గొన్నారు.

కుస్తీకి కేరాఫ్ గరివిడి

విశాలాంధ్ర-గరివిడి: శ్రీరాంనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొండ వెలగాడలో జరిగిన జిల్లా స్థాయి కుస్తీ పోటీలలో గరివిడి శ్రీరాంనగర్ విద్యార్థులు తమ ప్రతిభచాటారు. శ్రీరామ్‌నగర్, పట్టుదలతో పోరాడిన విద్యార్థులలో 16 మంది రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎం.నిర్మల మాట్లాడుతూ "క్రీడలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, ఆత్మవిశ్వాసం, సహకారభావం పెంపొందిస్తాయి. రాష్ట్రస్థాయిలో కూడా మన విద్యార్థులు విజయ కిరీటాన్ని సాధిస్తారని నమ్మకం ఉంది" అన్నారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు ఎం.ఉదయకుమార్ కృషిని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచిన రాశ్వ అన్విక్, శింగిపురపు లక్ష్మి తో పాటు ఎంపికైన విద్యార్థులందరికీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. గరివిడి కుస్తీ పటిమ రాష్ట్రస్థాయి రంగస్థలంపై కూడా జయకేతనం ఎగురవేస్తుందని గరివిడి ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

నగరంలో రహదారుల పాక్షిక మరమ్మతు పనులు

విశాలాంధ్ర-విజయనగరం : నగరంలో రహదారుల పాక్షిక మరమ్మతు పనులు ఊపందుకున్నాయి. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ఇంజినీరింగ్ సిబ్బంది ఈ మేరకు చర్యలు చేపట్టారు. డిఈ శ్రీనివాసరావు పర్యవేక్షణలో రహదారుల గుంతలను పూడ్చివేసే కార్యక్రమం జరుగుతుంది. ప్రధాన రహదారులతో పాటు ఇతర ప్రాంతాలలో కూడా పాక్షిక మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఆనందపురంలో సిసి రహదారి నిర్మాణ పనులు, గంటస్తంభం నుండి కన్యక పరమేశ్వరి ఆలయం వరకు మరమ్మతు పనులు, గాంధీ పార్కు వద్ద కాలువ పనులు, మెసానిక్ టెంపుల్ కి ఆనుకొని ఉన్న రహదారిలో బీటీ రోడ్డు నిర్మాణ పనులు, తిరుమల నర్సింగ్ హోమ్ సమీపంలో రహదారి మరమ్మతు పనులు, అంబేద్కర్ జంక్షన్ నుండి ఉన్న డివైడర్ కు రంగులు అద్దే కార్యక్రమాలు శరవేగంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పైడితల్లమ్మ జాతర నేపథ్యంలో అక్టోబర్ 20వ తేదీ కల్లా అన్ని మరమ్మతు పనులు, అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

శాంతియుత బైక్ ర్యాలీని విజయవంతం చెయ్యాలి

విశాలాంధ్ర-దత్తిరాజేరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో నిర్మించిన మెడికల్ కాలేజ్ లను ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ రాష్ట్ర పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో గజపతినగరం నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొత్స అప్పలనరసయ్య పిలుపు మేరకు విజయనగరం జిల్లా చలో మెడికల్ కాలేజ్ సందర్శన కార్యక్రమం ఈ నెల 19 వ తేది శుక్రవారం ఉదయం 8 గంటలకు పెదమానాపురం సంతోషి మాత ఆలయం నుండి విజయనగరం మెడికల్ కాలేజ్ వరకు శాంతి యుత బైక్ ర్యాలీ జరుగుతుంది.వైసీపీ మండల యువజన విభాగం అధ్యక్షులు దత్తి చిరంజీవి బుధవారం ఒక ప్రకటన లో తెలియజేసారు. దత్తిరాజేరు మండల వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆటో డ్రైవర్లను ప్రభుత్వమే ఆదుకోవాలి

విశాలాంధ్ర-రామభద్రపురం: ఆటో డ్రైవర్లను ప్రభుత్వం తక్షణమే ఆదుకొని వారి ఖాతాలో రూ.25 వేలు జమ చేయాలని సిఐటియు నాయకులు పి. శ్రీను అన్నారు. బుధవారం ఆటో డ్రైవర్లతో సాలూరు జంక్షన్ వద్ద ఆటో మిత్ర కార్యక్రమంలో భాగంగా రాస్తారోకో చేపట్టారు. ఏడాది పొడవునా ప్రభుత్వము ఆటో మిత్ర పేరుతో 15 వేల రూపాయలు జమ చేస్తే ఆ డబ్బులు దేనికి సరిపోవని 25000 వేస్తే ఆటో బీమా వస్తాయని అన్నారు. అలాగే ఆటోలో పేదింపుల ఆపాలని, ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్లను రద్దు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆటో యూనియన్ నాయకులు డ్రైవర్లు పాల్గొన్నారు.

సిఎమ్ సహాయనిధి చెక్కులు అందించిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-బోగాపురం: ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం లబ్ధిదారులకు చేరుతోంది. ఆ దిశగా నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన ముగ్గురికి మొత్తం 1,99,001 రూపాయల సాయం మంజూరైంది. ఈ చెక్కులను ముంజేరు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే లోకం నాగమాధవి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. గోవిందపురం గ్రామానికి చెందిన అత్తిసవల్లి ఉమా శేషస్సాని రూ.87,038, గొలగం గ్రామానికి చెందిన మల్లపురాజు శ్వేత రూ.69,770, పోలిపల్లి గ్రామానికి చెందిన యర్నపురి అజయ్‌కుమార్‌కు రూ.42,193 చెక్కులు అందుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే లోకం నాగమాధవి కి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి...

విశాలాంధ్ర-గుర్ల: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ధన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుర్ల మండలం కెల్ల గ్రామంలో వృక్షారోపణ కార్యక్రమాన్ని వార్డ్ మెంబర్ కెల్ల సురేష్, ఫౌండేషన్ ప్రతినిధులు శాంతి ప్రియ, రామారావు, స్వయం సంఘాల ప్రతినిధులు పైడ్రాజు, గోవింద, చంద్ర నాయుడు, రామలక్ష్మణ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ వృక్షాలు మన జీవనాధారమని, పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా వాతావరణ మార్పులను ఎదుర్కోవచ్చని తెలిపారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి, సంరక్షిస్తే గ్రామం మొత్తం పచ్చదనంతో నిండిపోతుందని పిలుపునిచ్చారు. అనంతరం మొక్కలు నాటారు.

ఎస్.కోట మండలంలో డ్రోన్ స్పెషల్ డ్రైవ్



విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండల పరిధిలో బుధవారం పోలీస్ సిబ్బంది డ్రోన్ సహాయంతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. మండలంలో జరుగుతున్న గంజాయి సేవించడం, పేకాట, కోడిపందాలు వంటి అసాంఘిక కార్యకలాపాలపై నిఘా వేసేందుకు ఈ చర్యలు చేపట్టామని ఎస్ ఐ నారాయణమూర్తి తెలిపారు. డ్రోన్ ద్వారా గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న చోట్లను గుర్తించి, ఆ ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి ,అసాంఘిక కార్యకలాపాలను, సమాజంలో చెడు ప్రభావం చూపుతున్న నేరవృత్తులను ఎవరూ ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ఈ ప్రత్యేక డ్రైవ్ పుణ్యగిరి డిగ్రీ కాలేజీ , ధర్మవరం బొద్దవరం ప్రాంతాలలో నిర్వహించామన్నారు. అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ప్లెక్సీల విషయంలో సమస్యలు సృష్టిస్తుంది బీజెపి యే ...

మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్‌వివి రాజేష్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఫ్లెక్సీల విషయంలో సమస్యలను సృష్టించి బీజేపీ కార్యకర్తలు ఎప్పుడూ లేని విధంగా శాంతి భద్రతలను భగ్నం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఇటువంటి చర్యలు మానుకోవాలని వైసిపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్ అన్నారు. బుధవారం సాయంత్రం మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి జన్మదిన పురస్కరించుకుని బీజేపీ నాయకులు పెట్టిన ఫ్లెక్సీలు వైసిపి పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కోలగట్ల శ్రావణి కి శుభాకాంక్షలు తెలుపుతూ పెట్టిన ఫ్లెక్సీలు మీద బిజెపి ఫ్లెక్సీలు కట్టడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంతవరకు పట్టణంలో ఇటువంటి సమస్యలు ఎప్పుడూ జరగలేదన్నారు. ప్రశాంత వాతావరణంలో ఉన్న విజయనగరాన్ని ఈ విధంగా తయారు చేయడం బిజెపికి సరికాదన్నారు. నగరపాలక సంస్థ అనుమతితో ఫ్లెక్సీలు మేము పెట్టడం జరిగిందని, మా ఫ్లెక్సీలు మీద బీజేపీ లో ఉంటూ రౌడీలుగా వ్యవహరిస్తున్న వారు ఫ్లెక్సీలు కట్టి గౌరవనీయులు మోడీ ని అవమానిస్తున్నారన్నారు. మోడీ ఆ పేరు చెప్పి దిగజారుడు రాజకీయాలు చేయడం తప్పు అని కొత్త సంస్కృతులు దయచేసి నాంది పలకొద్దని హితవు పలికారు. కావాలనే శాంతి భద్రతలు భగ్నం చేసే ప్రయత్నం కొంతమంది బిజెపి నాయకులు చేస్తున్నారన్నారు. ఇటువంటి చర్యలు మానుకోవాలని కోరారు. ఇప్పటికే బీజేపీ నాయకులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మా ఫ్లెక్సీలు మీద ఫ్లెక్సీలు కట్టి మరల మమ్మల్ని నిందించడం సరికాదన్నారు. ఇటువంటివి మానుకోవాలని కోరారు. వైసిపి ప్రభుత్వం హయాంలో ఎప్పుడైన ఈ విధంగా జరిగిందా అని ప్రశ్నించారు. సమావేశంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి నంగం రెడ్డి బంగారు నాయుడు, వైసీపీ మాజీ కార్పొరేటర్ అవనాపు లక్ష్మణరావు, వైసీపీ స్థానిక కార్పొరేటర్లు సుంకరి బాబు, పట్నాన పైడిరాజు, జీ.వి రంగ, చందక శ్రీను, పార్టీ ముఖ్య నాయకులు కొళ్ల సూరిబాబు పాల్గొన్నారు.

సృష్టికర్త, శిల్పకళా నిపుణులు విశ్వకర్మ

సంయుక్త కలెక్టర్ ఎస్. సేతు మాధవన్

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-విజయనగరం: నైపుణ్యం కలిగిన వృత్తి నిపుణులకు సమాజంలో ఎల్లప్పుడూ విశేష గౌరవం ఉంటుందని జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ పేర్కొన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా జరిగిన విశ్వకర్మ జయంతి వేడుకలలో పాల్గొన్న జెసి ముందుగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడు గా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి సృష్టి మనందరికీ మార్గదర్శకం అని పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, శిల్పకళ, వృత్తి పరమైన నైపుణ్యాలకు విశ్వకర్మ ఆరాధన ఎంతో ప్రేరణనిస్తుందన్నారు. ఈ రోజు సమాజంలోని వృత్తి నిపుణులు, శిల్పులు, కార్మికులు అందరికీ గౌరవ ప్రదమైన స్థానం కలిగించే విశిష్ట దినంగా అభిలాశం చారు. జిల్లా అభివృద్ధిలో కార్మికులు, శిల్పులు, వృత్తిదా రుల పాత్ర అమోఘమని, వారి శ్రమ, కృషి, ప్రతిభతోనే సమాజం సుస్థిర అభివృద్ధి సాధిస్తోందని వివరించారు. అమరావతి నిర్మాణానికి విశ్వకర్మ ఆశీస్సులు అవసరమని అన్నారు. సంఘ నాయకులు ప్రస్తావించిన వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జేసి హామీనిచ్చారు. కార్యక్రమంలో డీఆర్వో ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా బీసీ సంక్షేమాధికారిణి జె.జ్యోతిశ్రీ, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, బీసీ సంక్షేమశాఖ అధికారులు, హాస్టల్ వార్డెన్లు, సిబ్బంది పాల్గొన్నారు. సంఘ నాయకులు కిల్లంపల్లి ఆచారి, బంగారు దేముడు, మారోజు శ్రీనివాసరావు, ముక్కామల శ్రీనివాసరావు, కొండపల్లి అప్పారావు, చిలకలపూడి రాజు తదితరులు పాల్గొని తమ సమస్యలను వివరించారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలపై వైసిపి అసత్య ప్రచారాన్ని ఖండించిన కూటమి నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేట్ చేస్తున్నారని వైసిపి నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని కూటమి పార్టీ నాయకులు గట్టిగా ఖండించారు. బుధవారం విజయనగరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాలలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ చేయబోమని స్పష్టం చేశారు. వైద్య రంగం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వక్రీకరించి ప్రజల్లో అపోహలు రేపడం వైసిపి నేతల ఉద్దేశమని ఆరోపించారు. పౌరులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలు అసత్య ప్రచారాలకు లొంగిపోకుండా వాస్తవాలు తెలుసుకుని నమ్మకం ఉంచాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంటా రవి, కోరండరాం, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబానికి నాంది

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఆరోగ్య వంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబానికి నాంది అని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా పురస్కరించుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వస్థ నా రీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుంచి వచ్చే నెల రెండు వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ అసంక్రమిత వ్యాధుల నిమిత్తం మహిళలు స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలని తెలిపారు. వికసిత్ భారత్‌కి ఆధారం ఆరోగ్యవంతమైన మహిళలే శక్తివంతమైన కుటుంబానికి కారణమని తెలిపారు. మహిళలు ఆరోగ్యం, పోషకాహారం, మానసిక ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే విధంగా ఈ శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కిర్రు పార్వతి, కొత్తవలస ఏఎంసీ చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బిలి సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు, ఇన్చార్జి ఎంపీడీవో ఎంపి ఏ రాంప్రసాద్, డి.టి. టి రమేష్, ఎంఈఓ సిహెచ్ కూర్మారావు, డాక్టర్ బి అనిల్ కుమార్, డాక్టర్ అజయ్ కుమార్, డాక్టర్ వి ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వస్థ నారీ శసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కొత్తవలస : మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ నారీ శసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని. ఈ వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస పి.హెచ్.సి డాక్టర్ సీతామహాలక్ష్మి పిలుపునిచ్చారు. మండలంలోని కంటకాపల్లి గ్రామంలో బుధవారం స్థానిక నాయకులు, ప్రజాప్రతి నిధులతో కలిసి స్వస్థ నారీ శసక్తి పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్పిఏ) కార్యక్రమాన్ని ప్రారంభించి మెడికల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ ఒక శక్తివంతమైన కుటుంబానికి, సమాజానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి గృహంలో మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో మరింతగా నిర్వహించి సమాజం దృఢంగా ఎదగడానికి కృషి చేయాలని కోరారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 155మంది శిబిరంలో వైద్య సేవలందుకోగా అందులో 120మంది మహిళలు, 20మంది చిన్నారులుండటం విశేషం. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుక రవాణా పై ఆర్డీవో, తహశీల్దార్ కొరడా...!

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణ మరియు మండల పరిధిలో విచ్చలవిడిగా నదుల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఆదేశాల మేరకు తహశీల్దార్ ఎం శ్రీను, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కొల్లి రామ్ కుమార్, గ్రామ రెవెన్యూ అధికారులు అధికారులు ప్రత్యేక దాడులు నిర్వహించి 11 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొనగా అందులో అలజంగి గ్రామానికి చెందిన ఇరువురు ట్రాక్టర్ డ్రైవర్లు అధికారులను తోసు వుచ్చి ట్రాక్టర్లను ఇంటికి తీసుకెళ్ళిపోయారని చర్యలకు నేరమని రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరువురి ట్రాక్టర్ డ్రైవర్ల పైన కేసు నమోదు చేసి దార్లపైన సీజ్ చేయాలని పట్టణ సిఐ సతీష్ కుమార్ ను ఆదేశించారు. పట్టుబడిన 9 ట్రాక్టర్లకు ఒక్కొక్క ట్రాక్టర్ కు పదివేల రూపాయలు చొప్పున జరిమానా విధించారు. మరల ఇసుక అక్రమ రవాణా కు పాల్పడితే ఆయా ట్రాక్టర్లను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇసుక ఎవరికైనా అవసరమైతే దరఖాస్తు చేస్తే ఇసుక ఇస్తామని తహశీల్దార్ ఎం శ్రీను ట్రాక్టర్ డ్రైవర్ కి తెలిపారు.

స్వర్గీయ తాడి అచ్చారావు సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-వేపాడ: ఏపీ దళిత కూలి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి స్వర్గీయ తాడి అచ్చారావు సేవలు చిరస్మరణీయమని మండల మాల మహానాడు అధ్యక్షుడు దేవార్పు కిరణ్ అన్నారు. మండల కేంద్రమైన వేపాడలో స్వర్గీయ తాడి అచ్చారావు 5వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం స్వర్గీయ తాడి అచ్చారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడి అచ్చారావు అలుపెరగని వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి కృషి చేశారని అలాంటి మహోన్నతుడు మన మధ్య లేకపోవడం బలుగు వర్గాలకు తీరని లోటని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వేపాడ మాజీ సర్పంచ్ దేవార్పు అప్పారావు, కె. అప్పారావు, బోర అప్పారావు, దేవార్పు రవి, కోలుపురి అప్పలరాజు, పి ఏర్నిబాబు, చెలికాని బంగారయ్య, గుమ్మడి నారాయణరావు, పుచ్చ సుధాకర్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సిరిమాను వృక్ష సేకరణ

విశాలాంధ్ర-గంట్యాడ: ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవానికి కీలకమైన సిరిమాను చెట్టు గుర్తింపు పూర్తయ్యింది. ఈ ఏడాది సిరిమాను చెట్టు గంట్యాడ మండలం కొండతామరాపల్లి గ్రామంలో సాక్షాత్కరించినట్లు పైడితల్లి సిరిమాను పూజారి బంటుపల్లి వెంకటరావు వెల్లడించారు. దీంతో ఈ గ్రామానికి చెందిన చల్లా అప్పలనాయుడు, నారాయణమూర్తి, రామకృష్ణ కల్లాల్లో సిరిమాను, లోకవరపు సత్యం కల్లంలో ఇరుసుమానును గుర్తించారు. అత్యంత పవిత్రమైనదిగా భావించే ఈ చెట్టుకు బుధవారం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించి, బొట్టు పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ గాదె శ్రీనివాసులునాయుడు, ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష, పూజారి వెంకటరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సీయం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-చీపురుపల్లి : పట్టణం లోని టీడీపీ క్యాంపు కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గంలో అర్హులైన 17 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ నుండి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు రిఫరెన్స్ లెటర్ మీద వారి కార్యాలయానికి వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ యువనాయకులు, రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు, మాట్లాడుతూ. ఇది సీఎం నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని అన్నారు. మరింత మందికి ఈ సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.

ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్స్ జిల్లా బంద్ విజయవంతం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక కోట దగ్గర నుండి మూడు లాంతర్లు,గంటస్తంభం మీదగా బాలాజీ జంక్షన్ కాంప్లెక్స్ మీదగా మయూరి జంక్షన్ వరకు పెద్ద ఎత్తున ఆటో, క్యాబ్ డ్రైవర్స్ బంద్ సందర్భంగా బుధవారం భారీ ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర నాయకులు కె.రాజ్ కుమార్, ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు గణేష్ పాండా, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు సిఐటియు జిల్లా అధ్యక్షులు కే.సురేష్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి షరతులు లేకుండా డ్రైవర్స్ కు ప్రతి ఆటో,క్యాబ్ ఇతర రవాణారంగా కార్మికులకు వాహన మిత్ర అమలు చేయాలి.ఉచిత బస్సు పథకం వలన నష్టపోయిన ఆటో, టాటా మ్యాజిక్ డ్రైవర్స్ కు 25వేలు ఇవ్వాలని.జీవో నెంబర్ 21,31 లను రద్దుచేయాలి.పోలీసులు,ఆర్టీవో అధికా రుల వేధింపులు ఆపాలన్నారు.అద్భుతాపురం దగ్గర ఉన్న ప్రైవేట్ ఫిట్నెస్ సెంటర్ రద్దు చేసి.రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహి ఆర్టీవో ఆఫీస్ కేంద్రంగా రెన్యువల్, ఫిట్నెస్ వంటివి చేయాలన్నారు.పోలీసులు 336 సెక్షన్ క్రింద లోకా దలత్ కేసులు నిలుపుదల చేయడమే కాకుండా.ఓలా, ఓబర్,రాపిడో వంటి కార్పొరేట్ యాప్స్ ను రద్దు చేసి ప్రభుత్వమే ఒక యాప్ను పెట్టాలన్నారు.రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి.గ్రీన్,టోల్ టాక్స్ రద్దు చేయాలి.ఈ చలానాలు, భారీగా పేస్తున్న వాటిని రద్దుచేయాలన్నారు. డీజిల్, పెట్రోల్ జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చి. పార్కింగ్ స్థలాలు కేటాయించాలి. వాహనాలు కొనుగోలుకు ప్రభుత్వమే రుణాలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ పై బంద్ జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ రమణ,సిఐటియు కోశాధికారి వి. జగన్మోహన్,జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ, ఏఐటీయూసీ నాయకులు పురం అప్పారావు, ఈశ్వరరావు,పట్టణ కార్యదర్శి బి. రమణ,ఉపాధ్యక్షులు రెడ్డి శంకర్రావు, ఏఐఎఫ్టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి నారాయణరావు, జిల్లా అధ్యక్షులు ఎన్.అప్పలరాజు రెడ్డి, ఆటో,టాటా మ్యాజిక్ యూనియన్ నాయకులు పాపారావు, రామునాయుడు, కూర్మారావు, దాలినాయుడు, రాజు, అప్పలనాయుడు, దేవుడు, అప్పారావు, సతీష్,శ్రీను, సత్యారావు, వెంకటరావు, నరసింగ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సీతం కళాశాలలో యన్ సి సి బాలికల ఎంపిక



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో 2ఎ గర్ల్స్ బెటాలియన్, ఆధ్వర్యంలో యన్ సి సి బాలికల ఎంపిక శిబిరం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సుబేదార్ మేజర్ డి ఎస్ బొడలే సేన మెడల్, సుబేదార్ సీ హుస్సెన్నయ్య, హవల్దార్ టీ పరిదా,జి సి ఐ పద్మిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపిక ప్రక్రియలో అభ్యర్థులను 500 మీటర్ల పరుగుపందెం, ఎత్తు, బరువు,కంటి చూపు పరీక్ష, అవయవాల కదలిక పరీక్ష, బాడీ మాస్ ఇండెక్స్ బిల్ అంచనా, లిఖిత పరీక్ష, వ్యక్తిగత ఇంటర్వ్యూల ఆధారంగా పరీక్షించారు.మొత్తం 150 మంది సీతం కళాశాల బాలికలు, అలాగే 100 మంది సత్య %ం% విజి కళాశాల బాలికలు ఈ ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతం డైరెక్టర్ డా. మజ్జి శశిభూషణ రావు, ప్రిన్సిపల్ డా. డి.వి. రామమూర్తి, సత్య డిగ్రీ ప్రిన్సిపల్ డా.సాయి దేవమణి, ఎన్ సి సి అధికారులు కెప్టెన్ ఎం. సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం. వరలక్ష్మి, లెఫ్టినెంట్ ప్రశాంత్, సిఎస్ఓ సత్యనారాయణ, వి డి మహేష్, యన్ సి సి క్యాడెట్స్ పాల్గొన్నారు. ఈ ఎంపిక శిబిరం ద్వారా బాలికల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని నిర్వాహకులు తెలిపారు.

గ్రామ రెవెన్యూ ఆఫీసర్‌పై టీడీపీ నాయకుల దాడి...

తప్పుడు ముటేషన్ అంగీకరించాలని ఒత్తిడి

తాసిల్దార్ తో మండల టీడిపి నాయకులు మంతనాలు

విశాలాంధ్ర-పూసపాటిరేగ: పార్టీ అధికారంలో ఉందనే అహంకారంతో కొంతమంది నాయకులు ప్రభుత్వ ఉద్యోగులపై ఒత్తిడి తెచ్చి, చట్టవిరుద్ధమైన తమకు అనుకూలంగా వ్యవహరించాలని బలవంతం చేస్తున్నారు. ఒత్తిడికి లొంగని అధికారులపై దాడులకు కూడా వెనకాడడం లేదు. అలాంటి సంఘటన బుధవారం పూసపాటిరేగ మండలం కొల్లువలస గ్రామంలో చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన రెవెన్యూ అధికారి అల్లాడ రామనాయుడు (తండ్రిసూర్యుడు) సచివాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. ఐతే గ్రామానికి చెందిన దువ్వా అప్పలస్వామి (తండ్రి లేట్ రాములు), దువా నరసన్న (తండ్రి లేట్ రాములు), దువ్వా రమణ అనే ముగ్గురు వ్యక్తులు సచివాలయంలోకి వెళ్లి, ఆ వీఆర్వోపై దౌర్జన్యంగా దాడి చేశారు. "చంపేస్తాం" అంటూ కేకలు వేస్తూ అతనిపై విరుచుకుపడ్డారు. దీంతో భయాందోళనకు గురైన వీఆర్వో వారివద్ద నుంచి తప్పించుకున్నారు.వివరాల ప్రకారం, వారు దరఖాస్తు చేసుకున్న భూమి మ్యూటేషన్‌ను రెవెన్యూ అధికారి తిరస్కరించారు. ఆ భూమి సాగులో వేరొకరి అనుభవం ఉన్నట్లు దుకానం ఎంక్వైర్మెంట్ ఇచ్చారు. దీంతో కక్ష పెంచుకొని సచివాలయం లోనే దాడికి తెగబడ్డారు. ఈ సంఘటనను సహా ఉద్యోగులు మొబైల్‌లో వీడియో రికార్డు చేసి తహసీల్దార్‌కు తెలియజేశారు. అనంతరం బాధిత వీఆర్వో సుందరపేట పీహెచ్‌సీ కి వైద్య పరీక్షల నిమిత్తం తరలించారు. తహసీల్దార్ నివేదిక ఆధారంగా వీఆర్వో పూసపాటిరేగ మండల ఎస్ ఐ దుర్గాప్రసాద్ కు ఫిర్యాదు అందజేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా, నిందితులు మండల టిడిపి నాయకులతో కలిసి తహసీల్దారును కలిశారు. వీఆర్వో తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, అక్రమంగా ఉద్యోగం నిర్వహిస్తున్నాడని వాదించారు. ఈ సందర్భంగా మండల నాయకులు ఇరువురిని ఒకచోట కూర్చోబెట్టి గొడవను సర్దుబాటు చేయాలని కోరారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: దేశప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాలలో భాగంగా జిల్లా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రోటరీ క్లబ్ బ్లడ్ బ్యాంక్, ఎన్విఎన్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విజయనగర పౌరసమాజం నుండి స్వచ్ఛందంగా 125 మందికి పైగా పాల్గొని డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రాజేష్ వర్మ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవన్ని పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో వివిధ నియోజకవర్గంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్స్, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు, వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వాటికి నారాయణరావు, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి పాక రాణి నాగమల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్, శివ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20న శ్రీ రామాయణ శంఖారావం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో సెప్టెంబర్ 20వ తేదీన శ్రీ రామాయణ శంఖారావం కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి లీగల్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని ఎన్సిఎస్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. వాల్మీకి రీసెర్చ్ సెంటర్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించి మాట్లాడుతూ 20వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వాల్మీకి రీసెర్చ్ సెంటర్లో ఏర్పాటుచేసిన సదస్సుకు తెలంగాణ హైకోర్టుకు చెందిన జస్టిస్ కే లక్ష్మణ్, జస్టిస్ టీ మాధవి దేవి, జస్టిస్ ఎస్.నంద, తిరుపతి జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, దామోదరం సంజీవయ్య నేషనల్ లా యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ డి.సూర్య ప్రకాష్‌రావు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో వాల్మీకి రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ హెచ్ లజపతిరాయ్, కోఆర్డినేటర్ నారాయణం గౌరీ నిత్య ,తవాస్మి అకాడమీ శ్రీరామ చక్రధర్ ,డైరెక్టర్లు శారదా దీప్తి, జాహ్నవి రెడ్డి, మేనేజర్ శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కొత్తవలస: విరాట్ శ్రీవిశ్వకర్మ జయంతి సందర్భంగా కొత్తవలస మండలంలోని వివిధ గ్రామాల్లోని భక్తులు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొత్తవలస కుమ్మరిబంజరు వద్ద నిర్మాణంలో ఉన్న విశ్వకర్మ ఆలయంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ ఆలయ ప్రాంగణంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినోత్సవం సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్సంగాన్ని ఏర్పాటు చేశారు. ప్రపంచానికి సృష్టికర్త, శిల్పకళా నిపుణుడు, వాస్తుశాస్త్ర పితామహుడుగా గౌరవింపబడే విశ్వకర్మ మహర్షి స్ఫూర్తి మనందరికీ మార్గదర్శకం అని వారు పేర్కొన్నారు. అలాగే స్థానిక రైల్వే స్టేషన్ వద్ద విశ్వకర్మ మండపాన్ని ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమాల్లో మాజీ సర్పంచ్ కొరుపోలు అప్పారావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు చొక్కాకుల అప్పారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ తమటపు రాముడు, జామి మండల పార్టీ ప్రెసిడెంట్ లక్ష్మీ, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు బుధవారం స్థానిక విద్యుత్ భవన్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ పవర్ జేఏసీ జిల్లా చైర్మన్ సురగాల లక్ష్మణ్ మాట్లాడుతూ ఉద్యోగస్తులకు ఇవ్వవలసిన 4 డిఏ బకాయలు వెంటనే విడుదల చేయాలన్నారు. ఈపీఎఫ్ నుండి జీపిఎఫ్ అమలుచేసి అందరికీ పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. కాంట్రాక్టు / ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరేషన్ , ఎనర్జీ అసిస్టెంట్ల రెగ్యులరేషన్, ప్రమోషన్, ఉద్యోగులకు పూర్తి వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. ట్రాన్స్ కో నిర్వహిస్తున్న సబ్ స్టేషన్‌లను ప్రైవేట్ వారికి అప్పగించరాదన్నారు. ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ బండారు రాజేష్ కుమార్, కో. చైర్మన్ పప్పుల అప్పలస్వామి నాయుడు, వైస్ చైర్మన్ మందపల్లి నిర్మలా మూర్తి, రూంకానా అప్పల నాయుడు, పూసపాటి సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.

మన డబ్బులు - మన లెక్కలుపై అవగాహన

విశాలాంధ్ర - గజపతినగరం: మండలంలోని గంగ చోళ్ళ పెంట, కొనిశ గ్రామాలలో స్వయం సహాయక సంఘ సభ్యులకు బుధవారం మన డబ్బులు మన లెక్కలుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏపిఎం వి.నారాయణరావు మాట్లాడుతూ మన డబ్బులు మన లెక్కలు అనగా పొదుపు సంఘాలలో గల మహిళ సంఘ సభ్యురాలు చేసిన పొదుపు అలాగే వాళ్ల తీసుకున్న అప్పులు తిరిగి చెల్లించినటువంటి అప్పులు మొదలగు వివరాలు ఈ ఉమెన్ పవర్ యాప్ ద్వారా ప్రతి సంఘ సభ్యురాలు తెలుసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామనాయుడు, స్వయం సహాయక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

విశాలాంధ్ర - విజయనగరం: స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. బుధవారం స్థానిక బొంకుల దిబ్బ వద్ద స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజారోగ్య సిబ్బంది, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులతో కలిసి పరిసరాలను పరిశుభ్రం చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛతా ఈ సేవా కార్యక్రమాలు నగర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరాల పరిశుభ్రతే స్వచ్ఛతా హి సేవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నిరంతరం పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి ఉంచే విధంగా ప్రజలలో విస్తృత చైతన్యం తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. అలాగే ప్రజలు కూడా మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్య వంతమైన సమాజం నిర్మాణం అవుతుందని అన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - మెరకముడిదాం : మండలంలో సోమలింగాపురం, బైరిపురం గ్రామంలో (స్వనారీ సశక్త పరివార్ అభియాన్) బుధవారం మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. సోమలింగాపురం మెడికల్ క్యాంపులో 85 మందికి తనిఖీలు చేసి మందులు పంపిణీ చేయడం జరిగింది. బైరిపురం గ్రామంలో 152 మందికి తనిఖీ చేసి తగిన మందులు ఇవ్వడం జరిగింది. 152 మందిలో 42 మంది కౌమరదశలో ఉన్న పిల్లలకు 110 మందికి మహిళలకి వైద్యపరంగా తనిఖీ చేసి మందులు ఇవ్వడం జరిగింది. కౌమరదశలో ఉన్న పిల్లలకు హెచ్.బి టెస్టులు చేసి ఆరోగ్యంగా ఎలా ఉండాలని వివరించడం జరిగింది. తహసిల్దార్ సులోచన రాణి, ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ సందర్శించి మహిళలకు పోషకహారం గురించి వ్యాధులు రాకుండా తీసువలసిన జాగ్రత్తలు, ఇతర ఆరోగ్య కార్యక్రమాల గురించి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పి, ఆశా వర్కర్లు స్థానిక సర్పంచ్, గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో బుధవారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా తెర్లాం మండలం టెక్కలి వలస, రాజయ్య పేట, రామన్న అగ్రహారం, గ్రామాలలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ జె.నరేంద్ర కుమార్, డాక్టర్ అరుణ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంతెన లక్ష్మి ,గ్రామ పెద్దలు పాడి రైతులు పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు, బాలికల భద్రతే ప్రధాన లక్ష్యం

జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: విజయనగరం పట్టణం కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయంలో "లైంగిక వేధింపులు, మహిళల భద్రతపై" విద్యార్థులకు, విశ్వవిద్యాలయం అధ్యాపకులకు, సిబ్బందికి ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి అదనపు ఎస్పీ పి.సౌమ్యలత హాజరయ్యారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ టి. శ్రీనివాసన్ అదనపు ఎస్పీ పి.సౌమ్య లతకి పుష్ప గుచ్ఛంతో స్వాగతం పలికి మెమోంటో బహుకరించారు. అనంతరం సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పనిచేస్తుందన్నారు. మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా ఉంటుందని, ఒక కుటుంబ సభ్యుడు మీకు తోడు ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్‌లోని ఎస్.ఓ.ఎస్. బటన్‌ను ప్రెస్ చేసినట్లయితే క్షణాల్లో పోలీసు బృందం మీరున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా నిలుస్తారన్నారు. మహిళల భద్రతకు ఈ యాప్లో సేఫ్ ట్రావెల్ ఆప్షన్ ఉందని, మహిళలు ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తుల వాహనాలు, ఆటోల్లో ప్రయాణించినపుడు ఈ ఆప్షన్పై క్లిక్ చేసి, చేరుకోవాల్సిన ప్రాంతాన్ని నమోదు చేస్తే, వారు సురక్షితంగా గమ్య స్థానానికి చేరుకొనేంత వరకు వారి ప్రయాణం పై పోలీసులు నిఘా పెడతారన్నారు. గంజాయిని తరలించడమే కాకుండా గంజాయి వినియోగించడం కూడా నేరమేనని అన్నారు. గంజాయి, ఇతర మత్తు, మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిసలు కావద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి గురించిన సమాచారం ఏదైనా తెలిస్తే డయల్ 100/112 కు లేదా 1972 కు గాని వెంటనే తెలియజేయాలని విద్యార్థులను అదనపు ఎస్పీ పి. సౌమ్యలత కోరారు. అనంతరం అదనపు ఎస్పీ పి.సౌమ్యలత సమక్షంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీలో సభ్యులుగా విద్యార్థులను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఉపకులపతి ప్రొఫెసర్ తంత్రవాహి శ్రీనివాసన్ మాట్లాడుతూ మహిళల భద్రత, లైంగిక వేధింపుల నిరోధం ప్రతివిద్యాసంస్థలో అత్యంత ప్రధాన అంశం అన్నారు. సీటీయూఏపీ ఎల్లప్పుడూ సురక్షితమైన, గౌరవప్రదమైన విద్యా వాతావరణాన్ని అందించడానికి కట్టుబడి ఉందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జితేంద్ర మోహన్ మిశ్రా మాట్లాడుతూ సీటీయూఏపీలో మహిళల రక్షణ, లైంగిక వేధింపులనివారణ పై నిర్వహించిన ఈ వర్క్‌షాప్ ఎంతో ప్రాముఖ్యత గలదన్నారు. యూనివర్సిటీ అంతర్గత ఫిర్యాదుల కమిటీ చైర్మన్ డాక్టర్ పి. శ్రీదేవి మాట్లాడుతూ మహిళల భద్రత, పనిస్థల రక్షణ కోసం కమిటీ ఎల్లప్పుడూ కృషి చేస్తోంది అన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ పరిపాలనాధికారి డా. ఎస్వీఎస్ సూర్యనారాయణ, డీన్ ప్రొఫెసర్ ఎం. సరత్ చంద్ర బాబు, లైబ్రేరియన్ డాక్టర్ శంకర్ రెడ్డి కొల్లె, విభాగాధిపతులు డాక్టర్ అనిరుధ్ కుమార్, డాక్టర్ సురేష్ బాబు, ఐసిసి మెంబర్లు డాక్టర్ దివ్య, డాక్టర్ ప్రామా చట్టర్జీ, డాక్టర్ కళ్యంపూడి లత, డాక్టర్ కుసుమ్, విజయనగరం 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాహిత్య చరిత్రకారుడికి తగిన గౌరవం లభించాలి

శాంతి దీక్షలో పాల్గొన్న ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజా చైతన్యం కోసమే అద్భుత రచనలు చేసి ఆధునిక తెలుగు సాహిత్యానికి సరికొత్త రూపం ఇచ్చిన మహాకవి గురజాడ అప్పారావు 163వ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగగా నిర్వహించి ఆ మహాకవికి మహోన్నత ఘన నివాళులు అర్పించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. బుధవారం జిల్లా పౌర వేదిక, ప్రజా సంఘాల ప్రతినిధులతో కలిసి గురజాడ అప్పారావు విగ్రహం వద్ద శాంతి దీక్షను చేపట్టారు. ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు స్వర్గీయ వావిలాల గోపాలకృష్ణయ్య 119వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓ నెంబర్ 689 తేదీ 10-4-2025 న ప్రముఖుల జయంతి, వర్ధంతిలను రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు లిస్టు విడుదల చేసిందని అందులో గురజాడ పేరు లేదని అది చూసి దేశ వ్యాప్తంగా గురజాడ సాహిత్య అభిమానులు, ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారన్నారు. సెప్టెంబర్ 21 ఆదివారం జరిగే గురజాడ 163వ జయంతికి ముందే రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన చెయ్యాలని అన్నారు. ఈ దీక్షలో ప్రాముఖ్య సాహిత్యవేత్త జక్కు రామకృష్ణ, దవడ కొండబాబు, దవడ మీనా, పిడకల ప్రభాకరరావు, గెద్ద చిరంజీవి, జేవివి నాయకులు చీకటి దివాకర్, ఎమ్.వి.ఎన్. వెంకటరావు, డాక్టర్ ఎమ్.వెంకటేశ్వరరావు, ధవళ సర్వేశ్వరరావు, డాక్టర్ బి.ఏ.రావు, గురజాడ ఇందిర, వెంకటేశ్వర ప్రసాద్, లలితా, త్యాడా రామకృష్ణ(బాలు), తుమ్మగంటి రామ్మోహన్ రావు, ఈశ్వర ప్రసాద్, మమ్ముల తిరుపతిరావు, కనకాచారి, తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రసాబస

మహిళల వలే పురుషులకు కూడా బస్సులలో సీట్లు కేటాయించాలి

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండల సర్వసభ్య సమావేశంలో గందరగోళం నెలకొంది. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొన్నారు. సమీవేశంలో సర్పంచ్లు, ఎంపీటీసీలు పలు సమస్యలపై ప్రస్తావించారు. మండలంలో యూరియా సరఫరాపై సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారిని నిలదీసిన సర్పంచ్, ఎంపీటీసీలు సమావేశంలో కూటమి నాయకులకు వైఎస్సార్ సర్పంచ్ మధ్య యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలమయ్యిందంటూ ఇరువురి మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ఎమ్మెల్సీ మాట్లాడుతూ మండలంలో బొడ్డవర ప్రాంతం జిందాల్ భూములో ఎం ఎస్ ఎం ఈ పార్క్ నిర్మించాలంటే మండలంలో జిందాల్ సమీప పంచాయితీలలో గ్రామాలలో మళ్లీ గ్రామ సభలు నిర్వహించి ప్రజా అభిప్రాయ సేకరణ చేసి అప్పుడు కంపెనీ నిర్మాణం చేపట్టాలని ఏదైతే జిందాల్ కంపెనీకి 18 సంవత్సరాల క్రితం రైతులు భూములు ఇచ్చారో వారికి న్యాయం చేయాలని అన్నారు. దీనికిగాను సమావేశంలో ఉన్న ఎంపీటీసీలు వారు చేతులు పైకి పెట్టి మద్దతు తెలిపారు. మండలంలో ఎంపీటీసీలకు సంవత్సర కాలంగా జీతాలు లేవని ఎంపీటీవి సభ్యులు ఎంపీడీవోకు తెలియజేశారు. జెజెఎం ద్వారా 7 గ్రామాలకు మంచినీటిని అందించేందుకు నిధులు మంజూరయ్యాయన్నారు. చామలాపల్లి సర్పంచ్ సూర్యారావు మాట్లాడుతూ తమ గ్రామంలో ఉన్న రెండు ఎకరాల 80 సెంట్లు దేవుడు మాన్యం భూములను ఒక వ్యక్తి తన పేరున పట్టా పాస్ పుస్తకాలు చేయించుకున్నాడని ఆ భూమిని గ్రామానికి చెందే విధంగా దేవాదాయ శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఇటీవల కాలంలో బస్సులలో ఆడవారు మగవారిని కొట్టి బయటికి తోసేస్తున్నారని కావున ఆడవాళ్ళ వలె పురుషులకు కూడా బస్సులలో సీట్లు కేటాయించాలని ఆర్టీసీ అధికారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్, ఈవోపీఆర్డి లక్ష్మి, వివిధ శాఖల మండల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు మండల అధికారులు పాల్గొన్నారు.

మహిళా శక్తి - ఆరోగ్య కాంక్షకు నాంది



విశాలాంధ్ర - మెంటాడ : మెంటాడ మండలం సచివాలయంలో బుధవారం "స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్" అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లోకప్రియ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు ప్రతి సచివాలయంలో నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు. కార్యక్రమంలో భాగంగా "స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్" పోస్టర్‌ను డాక్టర్ లోకప్రియ ఆవిష్కరించారు. అనంతరం మహిళలు, అంగన్వాడీ సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో ఆరోగ్య సాక్షరతపై ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ జి.కల్పన మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి వచ్చిన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, గుర్తించిన వ్యాధులకు సంబంధించి మందులు అందజేశారు. రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, పోషణ అభియాన్, 'ఈట్ రైట్' సదుపాయాలు, తల్లి - బిడ్డ సేవలు, వయోవృద్ధుల ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్కానింగ్, మానసిక వైద్య సేవలు, ఆయుష్ వైద్య సదుపాయాలు వంటి అనేక సేవలు ఈ అభియాన్‌లో భాగమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డి రాజగోపాల్, ఏ.ఎన్.ఎమ్. సంతోషి, అంగన్వాడీ టీచర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఫైర్, సేఫ్టీ అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర - రాజాం: రాజాం శ్రీ చైతన్య స్కూల్‌లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ అవగాహన తరగతి విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక అధికారి పైల అశోక్, సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అగ్నిప్రమాదాల కారణాలు, నిరోధక చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం గురించి విపులంగా వివరించారు. ప్రాక్టికల్ డెమో ద్వారా అగ్ని ప్రమాద సమయంలో ఎలా ప్రతిస్పందించాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ తరగతిలో విద్యార్థులు చురుకుగా పాల్గొని విలువైన జ్ఞానం సంతరించుకున్నారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలపై విద్యార్థుల్లో సురక్షిత జీవన విధానంపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని అధికారులు పేర్కొన్నారు.

ఉద్యాన పంటలపై రైతులకు శిక్షణ

విశాలాంధ్ర -లక్కవరపుకోట: ఉద్యాన పంటల సాగుపై రైతులకు శిక్షణ ఇస్తున్నట్లు కొత్తవలస ఉద్యాన పంటల అధికారి వి.పద్మ తెలిపారు. బుధవారం మండలంలోని రేగ, లచ్చంపేట గ్రామాలలో ఆయిల్ ఫాం సాగు విధానం ఆయిల్ సాగువలన రైతులకు కలిగే ప్రయోజనాలు, గిట్టుబాటు ధర, సంవత్సరాంత దిగుబడి మొదలగు వాటిపై శ్రీనివాస ఆయిల్ మిల్ కంపెనీ ఫీల్డ్ అధికారి ఎర్రి నాయుడు రైతులకు వివరించారు. ఉద్యాన శాఖ అధికారి పద్మ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీలు గురించి తెలియజేశారు.

నిబంధనల మేరకే నిర్మాణాలు చేపట్టాలి

విశాలాంధ్ర - విజయనగరం: ప్రభుత్వ నిబంధనల మేరకే లేఅవుట్లలో ఎటువంటి నిర్మాణాలనైనా చేపట్టాలని, లేనియెడల అక్రమ నిర్మాణంగా గుర్తించి తొలగించి వేస్తామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో పావని నగర్‌లో ఓ లే అవుట్ లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం సదలించాల్సిన స్థలంలో నిర్మాణాలు చేపట్టడానికి ప్రణాళిక సిబ్బంది తొలగించి వేశారు. ప్రణాళిక అధికారులు క్షేత్ర పర్యటనల సమయంలో గుర్తించడంతోపాటు, అక్రమ నిర్మాణం జరుగుతున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం నిర్మాణాన్ని అడ్డుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగరంలో అక్రమ నిర్మాణాలు కట్టడాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం లేఅవుట్లలో నిర్మాణాలు జరగాలని లేనియెడల చర్యలు తప్పవని తెలిపారు.

సచివాలయ రికార్డుల పరిశీలన

విశాలాంధ్ర -మెరకముడిదాం : మండలంలో సోమ లింగాపురం గ్రామ సచివాలయాన్ని ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపీడీవో సచివాలయంకు సంబంధించిన రికార్డులను, సిబ్బంది హాజరు పట్టిక రిజిస్టర్ పరిశీలించారు. రైతు భరోసా కేంద్రంలో ఉన్న రికార్డులను కూడా తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ పట్నాయక్ మాట్లాడుతూ స్థానికంగా ఉంటూ విధులకు సకాలంలో హాజరుకావాలని సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన అన్నారు. వీధుల నిర్వహణలో అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా జె.ఆనందరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - రాజాం : రాజాం మండల నూతన ఎంపీడీవోగా జె.ఆనందరావు బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఆయనకు స్వాగతం పలికి సన్మానించారు. గతంలో కోటబొమ్మాలి మండలంలో డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేసిన ఆనందరావు పదోన్నతిపై రాజాం మండలానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుద్ధ్య పనులపై కఠినంగా నిఘా ఉంచి, అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా సమయానుకూల చర్యలు తీసుకుంటానన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర - భోగాపురం: భోగాపురం మార్కెట్ సమీపంలోని మెకానిక్ గ్యారేజ్‌లో విశ్వకర్మ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. అధ్యక్షుడు పోలవరపు ప్రకాష్ ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, మండపారాధనలో విశ్వకర్మ మిత్రులు గోత్రనామాలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భోగాపురం మండలానికి చెందిన వివిధ గ్రామాల ప్రజలు, పెద్దలు పాల్గొన్నారు. శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సహకార సంఘం సభ్యులు కూడా ఇందులో భాగమయ్యారు. సంఘం అధ్యక్షుడు పోలవరపు ప్రకాష్, వైస్ ప్రెసిడెంట్ రాపాకు సత్తిబాబు, కోశాధికారి కుప్పిలి శ్రీనివాసరావు, కార్యదర్శి కదంబ శ్రీరామ్ మూర్తి, వైస్ సెక్రటరీ అమలాపురం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రైతులంటే ఎందుకంత చిన్న చూపు..?

విశాలాంధ్ర -గుర్ల : రైతులంటే కూటమి ప్రభుత్వానికి ఎందుకు అంత చిన్న చూపు అని వైకాపా మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు ప్రశ్నించారు. మండల కేంద్రంలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ రైతులకు సకాలంలో యూరియా అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఎరువులు కొరతలేదని కూటమి పాలకులు పదే పదే చెబుతూ నెపం అధికారులపై నెట్టి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రైతులు యూరియా కోసం రోడ్ ఎక్కితే ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సైతం యూరియా వాడని రైతులుకు రూ.800 ఇస్తామని ప్రకటించడం చూస్తుంటే ఈ ప్రభుత్వం ఎరువులు పంపిణీ చెయలేదని అర్థమవుతుందన్నారు.

జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఆటో డ్రైవర్ల నిరసన

విశాలాంధ్ర -శృంగవరపుకోట: పట్టణంలోని దేవి గుడి జంక్షన్ లో ఆటో డ్రైవర్ల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమలు చేసిన ఫ్రీ బస్సు పథకం కారణంగా ఆటో డ్రైవర్ల కుటుంబం రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్.కోట ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు దేవి గుడి జంక్షన్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ట్రాఫిక్‌ను దిగ్బంధం చేశారు. ప్రభుత్వం వెంటనే ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని నిరసనతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహన మిత్ర ద్వారా ప్రభుత్వం సంవత్సరానికి 25000 ఇవ్వాలని, ప్రతి ఆటో డ్రైవర్ కు నెలకు 6000 ఇవ్వాలని జీవో నెంబర్ 21 రద్దు చేయాలని, కుల తారతమ్యం లేకుండా అర్హులైన ఆటో డ్రైవర్లకు వాహన మిత్ర కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణంలో నాలుగో ఆటో స్టాండ్‌లో డ్రైవర్లు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

5వ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ఫార్మకాలజీ విభాగం ఆధ్వర్యంలో మహారాజా ప్రభుత్వ బోధనాసుపత్రి ప్రాంగణంలో 5వ జాతీయ ఫార్మకో విజిలెన్స్ వారోత్సవాలు (సెప్టెంబర్ 17 నుంచి 23 వరకు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న అవగాహన ర్యాలీ నిర్వహించారు.నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది, విద్యార్థులకు ఔషధాల వలన వచ్చే ప్రతికూల ప్రభావాలను గుర్తించడం, వాటిని ఎవరికి, ఎలా రిపోర్ట్ చేయాలో అవగాహన కల్పించారు.ఫార్మకాలజీ విభాగాధిపతి డా. డి. అన్నపూర్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. దేవి మాధవి, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్లు డా. రమణి, డా. శ్రీధర్, ఆర్.ఎం.ఓ డా. సంతోష్, ఫార్మకో విజిలెన్స్ కార్యదర్శి డా. శిరీష, సహా ఆచార్యులు డా. షరీఫ్, డా. అనూష తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పరమేశ్వరుని యజ్ఞ పూజ మహోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బుధవారం బొండాడ వీధి, శ్రీ మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో జరిగిన శ్రీ పరమాత్మ విరాట్ విశ్వకర్మ పరమేశ్వరుని యజ్ఞ పూజ మహోత్సవముకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొనీ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ మారోజు శ్రీనివాసరావు పిలుపుమేరకు హాజరైన ఈ పూజా కార్యక్రమంలో లక్కోజి అప్పలరాజు, లక్కోజి శేఖర్, బంగారి దేవుడు మరియు విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ చైతన్య స్కూల్లో ఫైర్ & సేఫ్టీ అవగాహన

విశాలాంధ్ర-రాజాం : రాజాం శ్రీ చైతన్య స్కూల్ లో ఈ రోజు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఫైర్ & సేఫ్టీ అవగాహన తరగతి విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక అగ్నిమాపక అధికారి పైల అశోక్ మరియు సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అగ్నిప్రమాదాల కారణాలు, నిరోధక చర్యలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే ఫైర్ ఎక్స్టింగ్విషర్ వినియోగ విధానం గురించి విపులంగా వివరించారు.ప్రాక్టికల్ డెమో ద్వారా అగ్ని ప్రమాద సమయంలో ఎలా ప్రతిస్పందించాలో విద్యార్థులకు ప్రత్యక్షంగా చూపించారు. ఈ తరగతిలో విద్యార్థులు చురుకుగా పాల్గొని విలువైన జ్ఞానం సంతరించుకున్నారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలపై విద్యార్థుల్లో సురక్షిత జీవన విధానంపై అవగాహన పెంచడం ప్రధాన ఉద్దేశ్యం అని అధికారులు పేర్కొన్నారు.

ఆర్మ్డ్ రిజర్వు డిఎస్పీగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆర్మ్డ్ రిజర్వు డిఎస్పీగా ఈ. కోటి రెడ్డి ఆర్మ్ డ్ రిజర్వు కార్యాలయంలో సెప్టెంబరు 17న బాధ్యతలు చేపట్టారు. ఆర్మ్డ్ రిజర్వు పోలీసు విభాగంలో పని చేస్తున్న పలువురు పోలీసు అధికారులు డిఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం, ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగేశ్వరరావు, అదనపు ఎస్పీ (అడ్మిన్) పి. సౌమ్యలతలను మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేసారు. 1996వ సంవత్సరంలో పోలీసుశాఖలోని ఆర్మ్ డ్ రిజర్వు విభాగంలో ఆర్ఎస్ఐగా ఎంపికైన ఈ. కోటి రెడ్డి,2008లో రిజర్వు ఇన్స్పెక్టరుగాను, 2022లో డిఎస్పీగా ఉద్యోగోన్నతులు పొందారు. 1996లో పోలీసు శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చి సి.ఎం.పిస్టల్ మరియు లేటు హీరాసింగ్ మెమోరియల్ గోల్డ్ మెడల్ సాధించారు. అనంతరం, నక్సల్స్ నియంత్రణ చర్యల్లోను, గుంటూరు, నరసారావుపేట ట్రాఫిక్, ఆక్టోపస్, డిజిపి కార్యాలయంలో సెంట్రల్ స్టోర్స్లోను, అనంతపురం పిటిసి వైస్ ప్రిన్సిపాల్గా సమర్థవంతంగా పని చేసి, ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. విధుల్లో కనబర్చిన ప్రతిభకుగాను డిఎస్పీ ఈ. కోటి రెడ్డి వివిధ సందర్భాల్లో 54 క్యాష్ రివార్డులు, 56 జి.ఎస్.ఈ.లు, 25 కమెండేషన్స్, 2012లో ఏపి పోలీసు సేవా పతకం, 2021లో ఏపి పోలీసు ఉత్తమ సేవా పతకం, 2024 లో ప్రెసిడెంట్ పోలీసు మెడల్ను పొందారు.

సోమరాజుపేట పాఠశాలలో ఎంఈఓ పరిశీలన

విశాలాంధ్ర-రేగిడి : రేగిడి మండల విద్యా అధికారిని సోమరాజుపేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు విధులకు హాజరైనట్లు, 25 మందిలో 23 మంది విద్యార్థులు హాజరైనట్లు గమనించారు.ఉపాధ్యాయుల డైరీ సక్రమంగా నిర్వహించడం, వర్క్బుక్స్ పూరించబడిన తీరు, సిలబస్ పూర్తి చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన మెనూ పద్ధతిగా అమలు చేయబడుతున్నదని తెలిపారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు అవుతున్నాయని, విద్యార్థుల విద్యా నైపుణ్యాలు సమృద్ధిగా ఉన్నాయని ఆయన అభినందించారు.ఈ సందర్భంగా హెడ్మాస్టర్ కె. చంద్రశేఖర్, అసిస్టెంట్ సగ్యాట్ పైల చంద్రకళ పాల్గొన్నారు.

సీతం కళాశాలలో బ్యాచిలర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ బిసిఏ కోర్సు ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ, సీతం కళాసాల లో బీ.బీ.ఏ,ఎంబీఏ, ఎంసీఏ, బీసీఏ కోర్సుల ప్రారంభోత్సవం,ఓరియంటేషన్ , ప్రవేశ వేడుకలు జరిగాయి . పై కోర్సులపై విద్యార్థినీ , విద్యార్దులకు వారి తల్లి తండ్రులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా బి.గోపి కుమార్ (సీఈఓ, సాంఖ్య టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్,విశాఖపట్నం) విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీఏ కోర్సు ద్వారా విధ్యార్దులు కంప్యూటర్ రంగంలో కెరీర్ ప్రారంభించాలనుకునే వారికి ఒక అద్భుతమైన ఎంపికన్నారు. ఇది నైపుణ్యాలను పెంచుకోవడానికి, ఉద్యోగాలు పొందడానికి, ఉన్నత విద్యను అభ్యసించడానికి అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. మార్కెటింగ్, ఫైనాన్స్, అకౌంటింగ్ , మానవ వనరులు వంటి ప్రధాన వ్యాపార రంగాలపై సమగ్ర అవగాహన పొందవచ్చునన్నారు. వ్యాపార సమస్యలను విశ్లేషించడానికి, డేటాను అర్థం చేసుకోవడానికి, పరిమాణాత్మక, గుణాత్మక పద్ధతులను ఉపయోగించి సమాచార నిర్ణయాలు తీసుకునే విద్యార్థులకు సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి బీబీఎ కోర్సు ఉపయోగపడుతుందన్నారు. కళాసాల డైరెక్టర్ డా.మజ్జి శశిభూషణ రావు మాట్లాడుతూ బీబీఏ, బీసీఏ కోర్సు ద్వారా విద్యార్దులకు వ్యాపారానికి అవసరమైన నైపుణ్యా లను పెంపొందించుకోవడం, ప్రాజెక్టలను నిర్వహించడం, వివిధ వ్యాపార సందర్భాలలో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకోవడం వంటి నైపుణ్యాలను బీబీఏ కోర్సు ద్వారా సీతం కళాసాల లో నేర్చుకోవచ్చన్నారు. బీసీఏ కోర్సు నైపుణ్యాలను పెంచుకోవడానికి, ఉద్యోగాలు పొందడానికి, ఉన్నత విద్యను అభ్యసించడానికి అనేక అవకాశాలను అందిస్తుందన్నారు. సీతం ప్రిన్సిపల్ డా. ద్వివేదుల రామ మూర్తి మాట్లాడుతూ బీబీఏ తరువాత విద్యార్దులకు లాజిస్టిక్స్, ప్రొక్యూర్మెంట్, సప్లై చైన్ కోఆర్డినేషన్ , ప్రపంచ వ్యాపార కార్యకలాపాల నిర్వహణ, ఎగుమతి/దిగుమతి కార్యకలాపాలు, అంతర్జాతీయ మార్కెటింగ్ లలో ఉపాది అవకాశాలు పొందవచ్చునన్నారు. డిపార్ట్మెంట్ ఆఫ్ మెనేజ్మెంట్ స్టడీస్ హెచ్.ఓ.డీ డా? యస్ వరూధినీ మాట్లాడుతూ బీబీఏ కోర్సు ద్వారా విద్యార్దులలో వ్యాపార నైపుణ్య అభివృద్ది కోసం బిజినెస్ కమ్యూనికేషన్ క్లబ్స్, రోల్ప్లేస్, బిజినెస్ ఏక్టివిటీస్ , పారిశ్రామిక సందర్శనలు వంటి కార్యక్రమాలను కళాసాల నిర్వహిస్తాదన్నారు.ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు మరియు డేటా సైన్స్ విభాగాధిపతి డాక్టర్ రాధ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.

బైరెడ్డి పేట లో స్వస్తినారీ స్వశక్తి అభియాన్

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం కర్లం పీహెచ్సీ పరిధిలో ఉన్న పీకే పాలవలస సచివాలయం పరిధి లో ఉన్న బైరెడ్డి పేట గ్రామంలో స్వస్తినారీ స్వశక్తి అభియాన్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమం ఈ కార్యక్రమంలో పీకే పాలవలస పంచాయతీ సర్పంచ్ గారైన గొర్లె శారద హాజరయ్యి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గొర్లె లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది అందరూ దీన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. అలాగే కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అయిన పి కృష్ణ గారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు తనిఖీలు,అలాగే బీపీ,షుగర్ ఉన్న వారికి కూడా తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్లు చేసి వారికి మొత్తానికి మందులు పంపిణీ చేయడం జరుగుతుంది అని చెప్పారు ఈ కార్యక్రమం ఈ ఆరోగ్య శిబిరానికి సుమారు 143 మంది హాజరై వారి యొక్క ఆరోగ్య తనిఖీలు చేయించుకుని మందులు తీసుకొని ఆనందంగా వెళ్లారు.

కృష్ణవేణి ఫిజిక్స్ లో మహిళా విభాగంలో 75.5 మార్కులతో ఐదో స్థానం

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండలం బెవరపేట గ్రామానికి చెందిన కృష్ణవేణి పాఠశాల విద్యాశాఖ వెల్లడించిన తుది జాబితాలో ఫిజిక్స్ లో మహిళా విభాగంలో 75.5 మార్కులతో ఐదో స్థానం సాధించి ఉపాధ్యాయ పోస్టును దక్కించుకుంది. వివరాల్లోకి వెళ్తే.. చీపురుపల్లి మండలం ఆకులపేట గ్రామానికి చెందిన కృష్ణవేణికి కొన్నేళ్ల క్రితం బెవరపేటకు చెందిన లూకలాపు శ్రీనివాసరావుతో వివాహం జరిగింది. వివాహం జరిగి ఇద్దరు సంతానం ఉన్నారు. ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాల, కళాశాలల్లో చదువుకున్న ఈమె డిగ్రీని ఎం.ఆర్. ఉమెన్స్ కళాశాలలో పూర్తి చేశారు. అనంతరం బీఈడీని చీపురుపల్లిలో పూర్తి చేశారు. వివాహం జరిగిన తర్వాత ఉపాధ్యాయ పోస్టును దక్కించుకోవాలన్న తపనతో ప్రయత్నాలు చేసింది. చివరిగా ఇటీవల కూటమి ప్రభుత్వం జారీ చేసిన మెగా డీఎస్సీకి దరఖాస్తు చేసుకుంది. దరఖాస్తు చేసినప్పటి నుంచి ఒకవైపు తన ఇద్దరి సంతానం అలనాపాలన.. మరోవైపు డీఎస్సీ ప్రిపరేషన్ తో ముందుకు సాగింది. తన భర్త లూకలాపు శ్రీనివాసరావు తన సబ్జెక్టు కాకపోయినప్పటికీ తన కోసం సబ్జెక్టును నేర్చుకొని పాఠాలు చెప్పారని... ఆ పాఠాలే తనను పోస్టును దక్కించుకునేలా చేసాయని కృష్ణవేణి తెలిపారు. తన విజయం తన భర్తదేనని వినమ్రంగా చెప్పింది. రాబోయే రోజుల్లో మంచి బోధన చేసి విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు.

స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

విశాలాంధ్ర-దత్తిరాజేరు: మండల పరిధిలో గల దత్తి గ్రామంలో పీహెచ్సీ వైద్యాధికారి గంట సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన మహిళ బలమైన కుటుంబం ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు పీహెచ్ సి మరియు అన్ని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో జరుగుతుందని మహిళలకు 14 రకాల వైద్య సదుపాయాలు గురించి అవగాహన కల్పించటం తో పాటు వైద్య సదుపాయలు అందించడం జరిగిందన్నారు. ప్రతి మహిళా కూడా ఆరోగ్యంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ ఇల్లు ఆరోగ్యంగా ఉంటూ ఆ ఇల్లు బలంగా ఉంటుందని తెలియజేసారు. అలానే పోషక పదార్థాలు వాటి విలువలు రక్తదానం, అవయవ ధానం వాటి ఉపయోగం గురించి తెలియజేసారు మాతా శిశు సర్వీసులు వ్యాధి నిరోధక టీకాల గురించి కిషోర్ బాలికలకు రక్తహీనత, క్యాన్సర్ కేసుల పై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు అలానే వారికీ స్క్రీనింగ్ కూడా చేయటం జరుగుతుందని అన్నారు. ఉబకాయం తగ్గించటంకి ఆయిల్ మరియు కొవ్వుపధార్దాలు, షుగర్ తక్కువగా వాడాలని అన్నారు. 80 మంది పేషెంట్స్ కి వైద్యం అందించమన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చిన్ని కృష్ణ, పి.హెచ్.ఎన్ లక్ష్మి, హెచ్ వి రమణమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మా పిల్లలకు పాఠాలు చెప్పనీయండి

రణభేరి జాతలో యుటిఎఫ్ వక్తలు

విశాలాంధ్ర- శృంగ వరపుకోట: .పాఠశాలల్లో చదువుతున్న మా పిల్లలకు పాఠాలు చెప్పనీయంటూ ఆర్థిక విద్యారంగ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రణభేరి జీపు జాత కార్యక్రమంలో యుటిఎఫ్ వక్తలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణములోని దేవి జంక్షన్ వద్ద యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జి బి రమణ అధ్యక్షతన నిర్వహించిన రణభేరి జీపు జాత ముగింపు సభ సందర్భముగా యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు కిషోర్ కుమార్, ఎస్ మురళీమోహన్ మాట్లాడుతూ. జీవో 117కు ముందు రాష్ట్రంలోనీ ప్రభుత్వ పాఠశాలల్లో 40 లక్షల వరకు విద్యార్థులు ఉండేవారని కానీ ఇప్పుడు జీవో 21 ద్వారా 9 రకాల పాఠశాలలుగా మార్చడం వల్ల రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 29 లక్షలకు పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏకోపాధ్యాయ పాఠశాలలు పెరిగాయని ఉపాధ్యాయులకు బోధ నేతర కార్యక్రమాలు ఎక్కువ అయ్యాయని, కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న విద్యారంగపరమైన సమస్యలు గానీ ఆర్థికపరమైన సమస్యలు గానీ పరిష్కారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 12వ పిఆర్సి ని అమలు చేయాలని 30 కోట్లకు పైగా ఉన్న బకాయిలను డీఏలను విడుదల చేయాలని విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు అనంతరం దేవి జంక్షన్ నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీగా వెళ్లి మరల దేవి కూడలిలో రణభేరి సభను ముగించారు ఈ కార్యక్రమంలో కోశాధికారి మోహన్రావు, సీనియర్ నాయకురాలు విజయ్ గౌరీ, రాష్ట్ర కౌన్సిలర్ జి వెంకట్రావు, తిరుపతి నాయుడు త్రినాధరావు మహిళా ఉపాధ్యాయులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్ విజేతలకు ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ అభినందనలు

విశాలాంధ్ర- విజయ నగరం రూరల్ : సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో బిబిఎ చదువుతున్న వెయిట్ లిఫ్టింగ్ విజేతలు శ్రీపాద శ్రీజ, బి.మౌనిక, వకీల్ సహస్రలు ముగ్గురిని ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామి అభినందించారు. ఇటీవల తెలంగాణలోని సికింద్రాబాద్ లో నిర్వహించిన ఖేలో ఇండియా అస్మిత వెయిట్ లిఫ్టింగ్ లీగ్ 2025-26 పోటీల్లో సెంచూరియన్ విశ్వవిద్యాలయం బిబిఎ విద్యార్థులు శ్రీపాద శ్రీజ, బి.మౌనిక, వకీల్ సహస్రలు మొత్తం 8 బంగారు పతకాలు కైవసం చేసుకున్న విషయం విధితమే. సెంచూరియన్ విశ్వవిద్యాలయంనకు విచ్చేసిన ఆయన సెంచూరియన్ బిబిఎ విద్యార్థి వి. శ్రీపాద శ్రీజ, వి.మౌనిక, వకీల్ సహస్రతోపాటు కోచ్ అర్జున్ ని అభినందించారు. శ్రీపాద శ్రీజ 48 కిలోల విభాగంలో స్నాచ్ 59 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ లో 65 కిలోలు కలిసి మొత్తం 124 కిలోల బరువులు ఎత్తి యూత్ విభాగం, జూనియర్ అండ్ సీనియర్ విభాగాలలో 3 స్వర్ణ పతకాలు దక్కించుకుంది. అలాగే మరో బిబిఎ విద్యార్థి వి.మౌనిక 63 కిలోల కేటగిరిలో స్నాచ్ లో 77 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ లో 90 కిలోలు బరువులు కలిపి మొత్తం 167 కిలోలు బరువులు ఎత్తి జూనియర్ విభాగంలో స్వర్ణం పతకం, సీనియర్ విభాగంలో మరో స్వర్ణం దక్కించుకుంది. మరో విద్యార్థి వకీల్ సహస్ర 76 ప్లస్ కిలోల విభాగంలో స్నాచ్ 71 కిలోలు, క్లీన్ అండ్ జెర్క్ లో 88 కిలోలు కలిసి మొత్తం 159 కిలోల బరువులు ఎత్తి యూత్, జూనియర్, సీనియర్ విభాగాల్లో మూడు స్వర్ణాలు సాధించడం పట్ల ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ డి.ఎస్.రావు, ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి పాల్గొన్నారు.

గిరిజనులకు అండగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర- రామభద్ర పురం : గిరిజనులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని విజయనగరం ఎంపి కలిశెట్టి నాయుడు అన్నారు. బుధవారం మండలంలోని రావివలస పంచాయతీ ఎనువరువు గ్రామములో సాయంత్రం 6 గంటలకు పల్లి నిద్ర కార్యక్రమంలో భాగంగా పాల్గొని మాట్లాడారు. గిరిజనులు అందరూ ఆర్థికంగా బలోపేతం చేయడమే మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అని అన్నారు. గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గిరిజన గ్రామాలలో ఏ ఏ సౌకర్యాలు ప్రస్తుతం ఉన్నాయో ఆ శాఖకు సంబంధించిన అధికారులతో రివ్యూ నిర్వహించి సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు. ఏనుబరుకు చెందిన కొంతమంది గిరిజనులు తమ గ్రామాలకు రావాలంటే వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని అన్నారు. గత ప్రభుత్వంలో గత ప్రభుత్వములో పిక్క రాయి వేసి రహదారిని అలాగే విడిచిపెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వమైన స్పందించి గిరిజన గ్రామాలకు తారు రోడ్డు వేయాలని ఎంపీకి గిరిజనులు విన్నవించుకున్నారు. ఆయన స్పందించి రహదారి నిర్మాణమునకు ఖచ్చితంగా కృషి చేస్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు. రావివలసలో జలజీవన్ మిషన్లో భాగంగా ఇంటింటికి మంచినీరు రావడంలేదని ఆ గ్రామానికి చెందిన గిరిజనులు ఎంపీకి విన్నవించుకున్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ పవన్ కుమార్ తో ఈ విషయంపై చర్చించి గిరిజనులకు తక్షణమే త్రాగునీరు నీరు చూడాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రత్నము. మండల విద్యాశాఖ అధికారి తిరుమల ప్రసాదరావు, వ్యవసాయ అధికారి శివ, ఉపాధి హామీ ఎపిఓ త్రినాధరావు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మడక తిరుపతిరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం విజయభాస్కర్ రామభద్రపురం మండల ప్రాదేశిక సభ్యులు చంద్ర ,తిరుపతిరావు తారాపురం ఎంపీటీసీ ప్రతినిధి బెవ ర చిన్నారావు, నరసాపురం సర్పంచ్ వెంకట నాయుడు, కొండ కింగువ మాజీ సర్పంచ్ సిరి పురపు శ్రీనివాసరావు, కొట్టక్కి పి ఎ సిఎస్ అధ్యక్షులు ముళ్ళ రాంబాబు లు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం

ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు పిలుపు

స్వస్థ నారీ శసక్తి పరివార్ అభియాన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రతీఒక్కరూ కృషి చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. మహిళలు ఆరోగ్యకరంగా ఉన్నప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం సృష్టించబడుతుందని ఆయన స్పష్టం చేశారు. మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా స్వస్థ్ నారీ శసక్తి పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్పిఏ) కార్యక్రమాన్ని ప్రధాని మోది మధ్యప్రదేశ్లో ప్రారంభించారు. స్థానిక ఘోషా ఆసుపత్రిలో ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అనంతరం, ఎస్ఎన్ఎస్పిఏను ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్ బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పోషణ్ అభియాన్-పోషణ్ మహా-2025 కార్యక్రమాన్ని కూడా ప్రారంభించారు. అనంతరం ఎంపీ అప్పలనాయుడు మాట్లాడుతూ, దేశ, రాష్ట్ర, జిల్లా అభివృద్ధికి పునాది మహిళా ఆరోగ్యమనీ, ఆరోగ్యవంతమైన మహిళ ఒక శక్తివంతమైన కుటుంబానికి, సమాజానికి మూలస్తంభమని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, ప్రతి గృహంలో మహిళ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకొని కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో మరింతగా నిర్వహి%శీ%చి సమాజం దృఢంగా ఎదగడానికి కృషి చేయాలని కోరారు. మోది జన్మదినం రోజున ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పోషణ్ మహా కార్యక్రమాన్ని సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 16వరకు నిర్వహిస్తారని తెలిపారు. జెసి ఎస్. సేతు మాధవన్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య సంరక్షణకు జిల్లా పరిపాలన యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఎస్ఎన్ఎస్పిఏ కార్యక్రమం ద్వారా తల్లుల ఆరోగ్యం, శిశు పోషణ, కుటుంబ సంక్షేమం లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటేనే సమాజం సమగ్రాభివృద్ధి సాధిస్తుందన్నారు. మహిళల వైద్య పరీక్షలు, పోషకాహారంపై మరింత శ్రద్ధ పెట్టాలని ఈ సందర్భంగా జెసి విజ్ఞప్తి చేసారు.మహిళల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతీఒక్కరి చేతా ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులకు సామూహిక సీమంతాలను నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్ఎంఓ డాక్టర్ బి.మీనాక్షి, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ ఎస్.జీవనరాణి, ఐసిడిఎస్ పిడి విమలారాణి, జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వివిబి సుబ్రమణ్యం, డిసిహెచ్ఎస్ డాక్టర్ పద్మశ్రీరాణి, ఎన్ఎల్ఈపి కన్సల్టెంట్ సత్యవతి, డాక్టర్ సుజాత తదితర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహిళా సర్పంచునని అగౌరపరుస్తున్న పంచాయతీ కార్యదర్శి

14 నెలలైనా నిర్వహించని పంచాయతీ సమావేశాలు

విశాలాంధ్ర-వేపాడ: మహిళా సర్పంచ్ గా పంచాయతీలో గౌరవం లేకుండా పంచాయతీ కార్యదర్శి చులకనగా చూడడం ఏ రాజ్యాంగంలో రాసి ఉందని మహిళా సర్పంచుగా ఉండడం నేను చేసిన తప్ప పంచాయతీ కార్యదర్శిగా చేరి 14 నెలలుగా గడిచినప్పటికీ గ్రామపంచాయతీ అభివృద్ధికి పంచాయతీ సమావేశాలు నిర్వహించకపోగా తన ఇష్టం వచ్చినట్లు నన్ను తిట్టడంతోపాటు అసభ్యకరంగా ప్రవర్తించడం న్యాయమేనా అంటూ మండలంలోని బానాది గ్రామ సర్పంచ్ కర్రీ యశోద మండల సర్వసభ్య సమావేశంలో ఆవేదన చెందారు.మండల కేంద్రమైన వేపాడ మండల పరిషత్ సమావేశం మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా శాఖా పరమైన చర్చల్లో భాగంగా బానాది సర్పంచ్ కర్రీ యశోద మాట్లాడుతూ బానాది గ్రామ పంచాయతీలో 14 నెలలైనా పంచాయతీ అభివృద్ధికి సమావేశాలు నిర్వహించలేదని, పంచాయతీ కార్యదర్శిగా మూర్తి తన విధుల్లో చేరి నాటి నుండి పంచాయతీ సమావేశాలు నిర్వహించకపోగా మహిళా సర్పంచి నైనా నన్ను తన ఇష్టం వచ్చినట్టు తిట్టడంతో పాటు గ్రామ అభివృద్ధికి సహకరించ లేదని గత ప్రభుత్వంలో సచివాలయం నిర్మించి అందులో విధులు నిర్వహించకపోగా తనకు నచ్చినట్టు వ్యవహరిస్తూ ఏక వచనంతో అనేకమార్లు సంబోధించి తన ఇష్టం వచ్చినట్టు వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.అలాగే ఇదే పంచాయతీ కార్యదర్శి మూర్తి బదిలీల్లో భాగంగా భోగాపురం బదిలీపై వెళ్లినప్పటికీ అక్కడ విధుల్లో చేరకపోగా మరల బానాది పంచాయతీ కార్యదర్శిగా విధుల్లో చేరడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని తనను మరల బానాది రప్పించడంలో మహిళా సర్పంచ్గా నన్ను అవమాన పరచడంతో పాటు మళ్ళీ తిట్టించడానికే ఆయన్ని మా పంచాయతీకి ఉన్నతాధికారులు తీసుకువచ్చారని రాజ్యాంగంలో ఎక్కడా లేని విధంగా వ్యవహరించడంపై ఉన్నతాధికారుల వ్యూహం ఏమిటో అర్థం కాలేదని ఆమె మండిపడ్డారు.ఈ విషయంపై మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు సమావేశానికి హాజరైన సర్పంచులు ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ నిలదీస్తూ అదే పంచాయతీలో పనిచేసిన కార్యదర్శి బదిలీపై వెళ్లి మళ్లీ అక్కడికే తీసుకురావడం ఏమిటని దీనిపై ప్రజాప్రతినిలుకు గౌరవం లేనప్పుడు ఇలాంటి సమావేశాలు ఎందుకని బహిష్కరిస్తామని చెప్పడంతో కలుగజేసుకున్న ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ ఈఓపిఆర్ డి లు రవికుమార్ లు పంచాయతీ కార్యదర్శని మూర్తిని సమావేశానికి రప్పించి ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి మూర్తిని గ్రామపంచాయతీలో సమావేశాలు ఎందుకు నిర్వహించలేదని అడగగా సచివాలయంలో నిర్వహిస్తే తప్ప ప్రస్తుతం పంచాయతీ విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యాలయంలో సమావేశానికి సర్పంచ్ రానందునే నిర్వహించలేదని పంచాయతీ కార్యదర్శి మూర్తి బదులు ఇచ్చారు. సచివాలయంలో ఎందుకు నిర్వహించవని ఎమ్మెల్సీ ఇందుకూరి రవిరాజు ఎంపీపీ దొగ్గ సచ్చివంతుడులు అడిగినా పంచాయతీ కార్యదర్శి సమాధానం సచివాలయంలో నిర్వహించినని విడ్డూరంగా చెప్పడం గమనార్హం.అలాగే సభలో కూడా సర్పంచి పై చేసిన ఆరోపణలకు సరైన సమాధానం చెప్పకుండా ఉండడం మరీ విడ్డూరంగా ఉందని సభ్యులు ధ్వజమెత్తారు. అలాగే రెండు రోజుల్లో పంచాయతీ సమావేశం ఎక్కడ నిర్వహిస్తామని నిర్ణయం తీసుకుంటామని ఎంపీడీఓ,ఈఓపి ఆర్డి తెలిపారు.ఏది ఏమైనా గ్రామానికి ప్రథమ పౌరురాలు మహిళా సర్పంచ్ ని కించపరచడంతో పాటు తిట్టడం వంటి పనులు చేయడం పంచాయతీ కార్యదర్శి తగదని గ్రామ అభివృద్ధికి సర్పంచు పంచాయతీ కార్యదర్శి ఏకస్తులై అభివృద్ధి చేయాలి తప్ప ఇలా రాజకీయ నాయకులు అండదండలతో పంచాయతీ సర్పంచ్ పై అసభ్యకరంగా ప్రవర్తించిన పంచాయతీ కార్యదర్శి పై చర్య తీసుకోవాలని సభలో ఏకంగా తీర్మానం చేశారు.

వైసీపీ లో గ్రామ కమిటీ లు, బూత్ లెవెల్ కమిటీలు కీలకం,పార్టీ కి వారే కీలక భూమిక పోషించాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి : వైస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి లివై యస్ జగన్మోహన్ రెడ్డిలిలిగారి ఆదేశాల మేరకు శాసన మండలి ప్రతిపక్ష నాయకులు లిబొత్స సత్యన్నారాయణ గారులిలిజిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, అదేశాల మేరకు వైస్సార్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి లిఇప్పిలి అనంతం,లిలిజిల్లా వైస్సార్ పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు లివలిరెడ్డి శ్రీనివాసనాయుడు,లిలిమండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు లిమీసాల వరహాలనాయుడులిలిగారి ఆధ్వర్యంలో చీపురుపల్లి మండలంలో దేవర పొదిలాం, నిమ్మలవలస, పత్తికాయవలస పంచాయతీ లకు సంబందించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయి కమిటీలు, మండలం స్థాయి అనుభంద విభాగాలు కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని జగన్మోహన్ రెడ్డి గారి 2.0 ప్రభుత్వం లో ఎవరు అయితే ఈ గ్రామ స్థాయి, బూత్ స్థాయిలో బాగా కష్టపడి పార్టీ కోసం పనిచేస్తారో పార్టీ వారికి తగిన ప్రాధాన్యత ఇస్తుంది అని అన్నారు, 2029 సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి గా చేసుకోవడమే మన లక్ష్యం గా అందరం కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని నాయకులకు కార్యకర్తలు కు సూచూసించారు,ఈ మండల స్థాయి, గ్రామస్థాయి కమిటీల్లో వున్న నాయకులు, కార్యకర్తలు కు 2029 ఎన్నికలో గెలిచి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం లో వీరికే తగిన ప్రాధాన్యత ఉంటుంది అని అన్నారు, స్థానిక %మీరా% కళావెంకటరావు గారి నుంచి చంద్రబాబు నాయుడు గారి వరకు కూటమి నాయకులు అందరూ సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అని మీటింగులో వాళ్లకు వాళ్లే భజన చేసుకుంటున్న తెలుగుదేశం నాయకులు ను ఒకటే సూటిగా అడుగుతున్నాం అసలు సూపర్ సిక్స్ లో వున్న హామీల్లో 50 సవత్సరాలకే పెన్షన్ పథకం హామీ ఏమి అయ్యింది అని, అలాగే సవత్సరానికి 5 లక్షల ఉద్యోగాలు, లేదా నిరుద్యోగ భృతి అన్నారు ఆ హామీ ఏమి అయ్యింది అని అన్నారు,ఇవన్నీ అమలుచేయని సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్ అయ్యింది అని అన్నారు, చాలా మంది వృద్దులు 60 సవత్సరాలు దాటిన వారు పెన్షన్ కోసం ఎదురు చూస్తున్నారు, భర్తలు కోల్పోయిన వితంతువులు కూడా 15 నెలలు నుంచి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నారు అని, రైతు సోదరులు యూరియా కోసం పడిగాపులు కాస్తూ, రోజులు తరబడి యూరియా కోసం ఎదురుచూస్తున్నారు అని వారి మొర ఈ చంద్రబాబు కి వినిపించడం లేదు అని అన్నారు, ఇది దృత రాష్ట్ర పాలన అని, ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే మీరు సూపర్ సిక్స్ హిట్ అయ్యింది అని సంబరాలు ఎలా చేసుకుంటారు అని అన్నారు, ఏ రెడ్ బుక్ పేరుచెప్పి మీరు చేస్తున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు బీహార్ కన్నా ఘోరంగా వున్నాయి అని రెడ్ బుక్ తోనే మీ ప్రభుత్వం పతనం తప్పదని హెచ్చరించారు మా కార్యకర్తలు కు అండగా వైస్సార్ పార్టీ నాయకత్వం అంత ఏకం అయి అండగా ఉంటుంది అని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమం లో జిల్లా వైస్సార్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్పిలి అనంతం, జిల్లా పబ్లిసిటీ వింగ్ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు,మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడు,వైస్సార్ పార్టీ నాయకులు అధికారుల శ్రీనుబాబు,దాన్నాన జనార్ధన, చింతాడ లక్ష్మణరావు, చింతాడ చందరావు, బొల్లు గురునాయుడు,పెద్ది గోవింద,తమ్మిన కృష్ణ, ప్రభాత్ కుమార్,బంక రామకృష్ణ,నీలంనాయుడు,బాషా పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గరివిడి : ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం సందర్భంగా గరివిడి ఎంపీడీఓ కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేపీ చీపురుపల్లి అసెంబ్లీ కో కన్వీనర్ మన్నెపూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొత్తం 86 రక్త బ్యాగులు సేకరించబడ్డాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు రక్తదానం సమాజానికి గొప్ప సేవ అని పేర్కొన్నారు.కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, స్థానిక కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. నిర్వాహకులను, రక్తదాతలను ప్రముఖులు అభినందించారు.

స్వస్థ్ నారీ, సశక్త్ పరివార్అభియాన్' లోపలురకాల వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-వంగర : మండలంలో ఎం.సీతారాంపురం, మద్దువలస గ్రామాల్లో మహిళలలు పిల్లలకు పలు రకాల వైద్యపరీక్షలు డాక్టర్ లు సౌమ్య, ఈశ్వర రావు లు వైద్యపరీక్షలు నిర్వహించారు. బుధవారం నాడు ఈ రెండు గ్రామాల్లో అరసాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారులు ముఖ్యంగా మహిళ లు పిల్లలకు పలు రకాల వైద్యపరీక్షలు నిర్వహించారు. స్వస్తనా రీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఈ ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు.ఈ గ్రామాల్లో మహిళలు, బాలల ఆరోగ్య సంరక్షణ లక్ష్యంగా అత్యంత భారీ స్థాయిలో దీర్ఘకాలిక వ్యాదుల పై క్యాన్సర్,క్షయవ్యాధి,రక్తహీనత,సెకిల్ ఎనీమియా, గర్భిణీమా నశిక రుగ్మతలు,తదితర అన్నిపరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ లు ఈశ్వర రావు, సౌమ్యలువివరించారు.రోగాల ముందస్తు గుర్తింపు, నివారణ, ప్రధాన చర్యలు, ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేశారు. సాధారణవ్యాధులు, క్యాన్సర్, రక్త హీనత, క్షయ, సికిల్ సెల్ వ్యాధులతోపాటుతల్లుల ఆరోగ్య పరిక్షలనిర్వహణ చేశామన్నారు.ఎం.సీతారాంపురం గ్రామంలో 113 మందికి వివిధ రకాల వ్యాధులకు పరీక్షలు చేశామని డాక్టర్ సౌమ్య వెల్లడించారు.మద్దువలస బీ ఆర్ అంబేద్కర్ గురుకు ల కాలేజీ వద్ద నిర్వహించిన వై ద్యశిభిరంలో 112 మహిళలకు,32 పురుషులకు వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ ఈశ్వర రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు హాజరయ్యారు.

స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర-శృంగవరపుకోట: స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ ప్రోగ్రాం ఎస్ కోట కో -లోకేటెడ్ పీ హెచ్ సి ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్.కోట 4 సబ్ సెంటర్ వద్ద బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భముగా గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. సబ్ సెంటర్ వద్ద సంక్రమిత అసంక్రమిత వ్యాధులపై పరీక్షలు చేశారు. కొట్టం పీహెచ్సీ డాక్టర్ మానస, మాట్లాడుతూ. గర్భిణీ, బాలింతలకు, పౌష్టికాహారం ఆవశ్యకత గురించి, స్త్రీ శక్తి గురించి, గర్భిణీలు, బాలింతలు తల్లులకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు., పౌష్టిక ఆహారం స్టాల్ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమమునకు ,వైద్య సిబ్బంది డా. సోయల్, సబ్ సెంటర్ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ అంగన్వాడి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు పుస్తకాలు పెన్సిల్ పంపిణీ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కరకవలన పంచాయతీ శివారు గిరి శిఖర గ్రామమైన మారిక గ్రామానికి చెందిన 35 మంది విద్యార్థులకు కేజియో ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ (ఎన్.జి.ఓ) చేతుల మీదుగా నోట్ బుక్స్, ప్లాంక్స్, పలకలు, పెన్నులు, పెన్సిళ్లు, అందించారు.గిరిశిఖరలో గల కొత్త మారిక, పాత మారిక గ్రామాలకు చెందిన గిరిజన విద్యార్థులు ఒకటవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు కేజియో ఫౌండేషన్ సంస్థ ద్వారా అందించడం జరిగిందన్నారు.ఈ మేరకు మారిక గిరిజన విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో కేజియో ఫౌండేషన్ సభ్యులు బూర్జబారికి ప్రసాదరావు, గేమ్మెల అప్పలనాయుడు, గెమ్మెల చిన్నమ్మి, కొర్రా శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పెనుబర్తి ప్రధాని మోడీ జన్మదిన సందర్భం గా స్వస్థ నారి ససక్త్ పరివార్ అభియాన్ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-గుర్ల: మండలంలోని పెనుబర్తి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 76 వ పుట్టిన రోజు సందర్భము గా నేడు స్వస్థ నారి ససక్త్ పరివార్ అభియాన్ (SNSPA)మెడికల్ క్యాంపు నీ తెట్టంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ . కె. స్వప్న కుమారి,డాక్టర్ మహమ్మద్ ఆక్యూబ్ ఆధ్వర్యం లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది.84 మందికి వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది.ముఖ్యం గా నేటి సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న అనారోగ్య పరిస్థితులు కు అనుగుణం గా వైద్య పరీక్షలు జరిపి, మందులు పంపిణీ జరిగింది.ECG,HB,BP, షుగర్, మలేరియా వంటి పరీక్షలు జరిపి ,గర్భిణీలకు,ముసలి వారికి నెలకు సరిపడా మందులు పంపిణీ చేశారు,ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు , ఎంఇఓ గారు పాల్గోని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టాలి

విశాలాంధ్ర -విజయ నగరం : అక్టోబర్ 10వ తేదీ కల్లా ప్రతి ఆస్తిని పన్ను పరిధిలోకి తీసుకురావాల్సిందేనని ఇందుకోసం క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టాలని కార్యదర్శులకు విజయనగరం నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. ఈ మేరకు కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన విధివిధానాలను వెల్లడించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎమినిటీస్, అడ్మిన్స్, ప్లానింగ్, ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి ప్రతి ఆస్తికి పన్ను విధించబడిందా లేదా అన్న విషయాల పై సమగ్ర సర్వే చేపట్టాలని చెప్పారు. ఈ ప్రక్రియలో ప్రజలు తమ వద్దకు వచ్చే టీం సభ్యులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో రెవెన్యూ అధికారి శ్రీనివాసరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

మారిక రోడ్డు గిరిజనులకా.... ? అదాని పవర్ ప్లాంట్ కా.... ?

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సూటి ప్రశ్న

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కరకవలన పంచాయతీలో గల గిరిశిఖర మారిక గ్రామానికి వేస్తున్న రోడ్డు మారిక గిరిజనులకా లేక అదాని పవర్ ప్లాంట్ కా అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పంచాయతీరాజ్ జేఈ ఆలీకి సూటిగా ప్రశ్నించారు.వేపాడ మండల పరిషత్తు సమావేశ భవనంలో బుధవారం మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ జె.ఈ అలీ మాట్లాడుతూ పలు అభివృద్ధి పనులను వివరిస్తుండగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మాట్లాడుతూ మారిక గిరిశిఖర గ్రామానికి వేస్తున్న రోడ్డు గిరిజనులకా లేక అదాని పవర్ ప్లాంట్ కు వేస్తున్నారా అని ప్రశ్నించారు. అలాగే గిరిశికరపై అదాని పవర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చేసారని అలాగే రైవాడ శారదా నది నీరు పవర్ ప్లాంట్ కి వినియోగిస్తారని అక్కడ ఉన్న గిరిజనులను ఖాళీ చేయించి వారి సాగులో ఉన్న 300ల ఎకరాలను ప్రభుత్వం అదాని పవర్ ప్లాంట్ కు అప్పగించేస్తుందని, గిరిజనులు ఆందోళనచెందుతున్నారన్నారు. ఎన్నో ఏళ్ల నుండి అదే కొండపై జీవనం కొనసాగిస్తున్న అమాయక గిరిజనులను మోసం చేసి పవర్ ప్లాంట్లను అనుమతులు ఇవ్వడంపై మండిపడ్డారు. రోడ్డు కావాలని ఎన్నో ఏళ్ల నుంచి ధర్నాలతో పాటు నిరసన తెలియజేసినప్పటికీ స్పందించిన అధికారులు, అదాని పవర్ ప్లాంట్ కోసమే ఈ రోడ్డు వేయడం చూస్తే ఆశ్చర్యం వేస్తుందన్నారు.అ గిరిజనులు కొండపై తప్ప వేరే ఏ ప్రదేశంలో జీవనం సాగించలేరని అలాంటిది మోసం చేయడం ఎంతవరకు సమంజసమొ తెలుసుకోవాలన్నారు.ఎక్కడి నుండో పోలవరం కాలువ తప్పించి సాగునీరు తెప్పించి రైతులకు అందిస్తామన్న పాలకులు ప్రభుత్వాలు రైతులకు దగ్గర్లో ఉన్న రైవాడ డ్యాం నీరు సాగునీరుకు ఎందుకు ఇవ్వకూడదో ఆలోచించాలన్నారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు డిసిసిబి మాజీ చైర్మన్ వేచలపు వెంకట చిన రామనాయుడు మాట్లాడుతూ ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మారిక ప్రాంతాన్ని ప్రధాని పవర్ ప్లాంట్ కి అప్పజెప్పడం అన్యాయం అన్నారు.అలాగే మారిక పవర్ ప్లాంట్ నిర్మించవద్దని సమావేశంలో ఏకాస్తులై తీర్మానం చేశారు. దీనిని జిల్లా కలెక్టర్ కు పంపించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఎం జగ్గుబాబు సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు నిరుజోగి వెంకటరావు, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, ఎంపీడీఓ సిహెచ్. సూర్యనారాయణ.ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు. ..

రాజాం అర్బన్‌లో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ సేవలు రాజాం అర్బన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: డిపిఎమ్ఓ

విశాలాంధ్ర-రాజాం : మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యానికి పునాది అని, ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా సమాజం సుస్థిర అభివృద్ధి దిశగా సాగుతుందని జిల్లా ప్రోగ్రామింగ్ మేనేజింగ్ ఆఫీసర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. మహిళలు, పిల్లల ఆరోగ్యం మరియు శ్రేయస్సు కోసం ప్రభుత్వ నిబద్ధతలో భాగంగా ఈ నెల 23, 29 తేదీలలో ఆదర్శ్ నగర్, బుచ్చింపేట యుపిహెచ్సి లలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆదర్శ్ నగర్ వైద్యాధికారి డాక్టర్ యు. కిరణ్‌కుమార్ మాట్లాడుతూ మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని, యుక్తవయసులో ఆడపిల్లలు రుతుక్రమ సమయంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాల్సిన అవసరాన్ని వివరించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ తల్లి, శిశు రక్షణతో పాటు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. యూపిహెచ్సి లలో అన్ని రకాల వైద్య సేవలు, అవసరమైన మందులు సక్రమంగా అందుబాటులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

చీపురుపల్లిలో నూతనంగా నిర్వహించనున్న కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన జిల్లా అధ్యక్షుడు భవిత..

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురు పల్లిలో నూత నముగా నిర్మించనున్న జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ భావన నిర్మాణ స్థలాన్ని బుధవారం సాయంత్రం జిల్లా జడ్జి భవిత పరిశీలించారు.. త్వరలో హైకోర్టు జడ్జిచే శంకుస్థావన చేయనున్న కోర్టు భావన నిర్మాణ స్థలాన్ని ఆమె పరిశీలించారు.. ఈ మేరకు ఆర్ అండ్ బి రెవెన్యూ అధికారులతో చర్చించారు.. భారోసా స్టేషన్ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్ ఇతర సభ్యులతో కోర్టు నిర్మాణ ప్రణాళిక పై చర్చించారు.. శంకుస్థావన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఆర్ అండ్ బి రెవెన్యూ అధికారులతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులు సహకరించాలని ఆమె అన్నారు. అనంతరం స్థానిక సబ్ జైల్ ను ఆమె సందర్శించారు.. సబ్ జైలు నందు ఖైదీలతో ఆమె ముచ్చటించారు... సబ్ జైల్ నందు ఉన్న వసతులపై ఆరా తీశారు... ఈ కార్యక్రమంలో చీపురుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు బెల్లన చంద్రశేఖర్ న్యాయవాదులు ఆర్ నాగభూషణరావు మండల సూర్యనారాయణ, జగదీష్ డి రఘువతి నాయుడు... తహసిల్దార్ ధర్మరాజు, ఆర్ అండ్ బి డి ఈ మురళి తదితరులు పాల్గొన్నారు.